www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025

5

ఏలూరు

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి - ముదినేపల్లి

సమాజంలో గురువుకు ఎనలేని ప్రాధాన్యత ఉందని, వారి సేవలు సమాజంలో వెలకట్టలేనివని ప్రముఖ డాక్టర్ మనోజ్ అన్నారు. ముదినేపల్లిలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం వైష్ణవి మనోజ్ హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ ఉత్తమ ఉపాధ్యాయునిగా డివి నర్సయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



సత్కరిస్తున్న ప్రముఖులు

కేన్సర్ బాధితుల గోడు పట్టదా..!

'నిడమర్రు మండలంలోని ఓ గ్రామంలో మహేష్ అనే 17 ఏళ్ల యువకుడికి బోన్ కేన్సర్ వచ్చింది. రోజు కూలికెళ్తే తప్ప రోజు గడవని కుటుంబం వారిది. కేన్సర్ చికిత్స కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలోని అనేక ఆసుపత్రులకు ఆ కుటుంబం చికిత్స కోసం తిరుగుతోంది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో కీమోలు మాత్రమే ఉచితంగా చేస్తున్నారు. రోగ నిర్ధారణ పరీక్షల నుంచి మిగిలిన ఖర్చులన్నీ బాధితులే భరించాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందడం లేదు. రెండేళ్లుగా ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం'.



- కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు రూ.30 వేలకుపైగా ఖర్చు
- ఎన్‌టిఆర్ వైద్యసేవలో వర్తించకపోవడంతో జేబులు గుల్ల
- ఆరోగ్యశ్రీ రోగులకు ఇచ్చే 'ఆసరా'ను నిలిపివేసిన కూటమి సర్కార్
- 'ఆసరా' సొమ్ము నిలుపుదలతో కేన్సర్ రోగులపై తీవ్ర ప్రభావం
- కిడ్నీ రోగుల మాదిరిగా కేన్సర్ రోగులకు పింఛన్ ఇవ్వని దుస్థితి
- కేన్సర్‌కు సంబంధించిన హెచ్‌పివి వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వని దుస్థితి
- జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రత్యేక కేన్సర్ చికిత్సా విభాగంపై నిర్లక్ష్యం

'ఏలూరుకు చెందిన కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగికి కేన్సర్ బయటపడింది. రెండేళ్లుగా చికిత్స పొందుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సాయం లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో ఆసరా కింద అందిన సొమ్ము సైతం ఇవ్వడం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగి కావడంతో మెడికల్ లీవ్‌లు పెట్టుకునే పరిస్థితి లేకుండాపోయింది. సెలవు పెడితే జీతంలో కోత పడుతోంది. దీంతో కేన్సర్ చికిత్స తీసుకుంటూనే కష్టాలను ఓర్చుతూ ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యమే దీనికి కారణమని చెప్పొచ్చు'.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కేన్సర్ రోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కేన్సర్ బారిన పడ్డ రోగులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఇటీవల కాలంలో కేన్సర్ బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరుగుతోంది. మారిన జీవన పరిస్థితులు దీనికి ప్రధాన కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 40 లక్షల జనాభా ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 నవంబర్ 14న ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించింది. మొదటిదశలో స్క్రీనింగ్ పరీక్షల్లో పశ్చిమగోదావరి జిల్లాలో ఎనిమిది వేల మందికిపైగా కేన్సర్ అనుమానితులను గుర్తించారు. ఏలూరు జిల్లాలోనే అదే సంఖ్యలో కేన్సర్ అనుమానితులు ఉన్నారు. కేన్సర్ బయటపడిన తర్వాత రోగులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. కేన్సర్ బాధితులకు ప్రభుత్వం నుంచి పెద్దగా సాయం అందకపోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. కేన్సర్ నిర్ధారణ కోసం చేసే పెట్‌స్కాన్, ఎంఆర్‌ఐ, బయాప్సీ పరీక్షలకే రూ.30 వేలకుపైగా ఖర్చవుతోంది. ఈ పరీక్షలేవీ ఎన్‌టిఆర్ వైద్యసేవలో లేకుండాపోయాయి. కేన్సర్ నిర్ధారణ తర్వాత చేసే కీమోలు, రేడియేషన్ తప్ప మిగిలిన అన్నింటికీ రోగులు, సొంత డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. వైసిపి ప్రభుత్వం అప్పట్లో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులకు 'ఆసరా' పథకం కింద రోజుకు రూ.225 చొప్పున అత్యధికంగా నెలకు రూ.ఐదు వేలు వరకూ అందించేది. దీంతో రోగులకు చికిత్స తర్వాత మందులకు, పౌష్టికాహారం తినేందుకు ఆర్థికంగా ఉపయోగపడేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆసరా పథకాన్ని నిలిపివేసింది. కేన్సర్ రోగులకు ఇది తీవ్ర ఇబ్బందిగా పరిణమించింది. కేన్సర్ రోగులు పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఎటువంటి సాయమూ అందించడం లేదు.

కేన్సర్ రోగులకు పింఛన్ ఇవ్వకపోవడం దారుణం

డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు ప్రభుత్వం పింఛన్ అందిస్తోంది. కీమోలు, రేడియేషన్ తీసుకుంటున్న కేన్సర్ రోగులకు మాత్రం ప్రభుత్వం పింఛన్ ఇవ్వడం లేదు. కిడ్నీ రోగుల పరిస్థితి కంటే కేన్సర్ చికిత్స అత్యంత బాధాకరంగా ఉంటుంది. కేన్సర్ రోగులు శారీరకంగా తీవ్రంగా దెబ్బతింటారు. ఎటువంటి పనులూ చేసే పరిస్థితి ఉండదు. అటువంటి కేన్సర్ రోగులకు పింఛన్ ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేన్సర్ రోగులకు పింఛన్ అందిస్తే ఆర్థికంగా వారికి చేయూతగా ఉంటుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో కేన్సర్ ఆసుపత్రులు పెద్దగా లేవు. ప్రతి జిల్లా ఆసుపత్రిలోనూ కేన్సర్ విభాగం ఏర్పాటు చేసి వైద్యులను నియమించి చికిత్స అందించాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెట్‌స్కాన్ వంటివి ఉచితంగా చేసే చర్యలను ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంది. మహిళలకు కేన్సర్ రాకుండా ముందస్తుగా ఇచ్చే హెచ్‌పివి వ్యాక్సిన్‌ను కూడా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం లేదు. దీంతో ప్రయివేటు ఆసుపత్రుల్లో సొమ్ములు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో చాలామంది హెచ్‌పివి వ్యాక్సిన్ వేసుకోవడం లేదు. కేన్సర్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం అత్యంత దారుణంగా చెప్పొచ్చు. కేన్సర్ రోగులను ప్రభుత్వం పట్టించుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నమూనా చెక్కు అందిస్తున్న మంత్రి మనోహర్, ఎంఎల్‌ఎ, కలెక్టర్, మేయర్, ప్రముఖులు

10,655 మందికి రూ.16 కోట్లు పంపిణీ

'ఆటో డ్రైవర్ల సేవలో' మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్‌దారులకు రూ.15 వేల చొప్పున చెక్కును స్థానిక ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. జిల్లాలోని 10,655 మంది లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లకు రూ.16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే, దగ్గర్లోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సాయం అందిస్తారని తెలిపారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జునరావు, ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్, ట్రాన్స్‌కో ఎస్‌ఇ సాల్మన్‌రాజు, ఉప రవాణా కమిషనర్ కరీం, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భానుప్రతాప్, ఎస్‌ఎస్‌ఎ జిల్లా కోఆర్డినేటర్ పంకజ్‌కుమార్, ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, తహశీల్దార్ గాయత్రి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి మంత్రి, ఎంఎల్‌ఎ, మేయర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారంతా ఖాకీ రంగు దుస్తుల్లో ఆటోలో సభాస్థలికి వచ్చారు.

నమూనా చెక్కు అందిస్తున్న చింతలపూడి ఎంఎల్‌ఎ, ప్రముఖులు

చింతలపూడి: ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఎఎంసి వద్ద ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంఎల్‌ఎ రోషన్‌కుమార్, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఎల్‌ఎ స్వయంగా ఆటో నడుపుతూ ఎఎంసి నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నమూనా చెక్కును ఆటో డ్రైవర్స్ యూనియన్ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికల ప్రచారంలో టిడిపి ఫ్లెక్సీ కట్టుకుని వెళ్తున్న ఆటో డ్రైవర్‌పై ఇద్దరు వైసిపి ఆటో డ్రైవర్లు దాడి చేశారని, అయితే ఈ రోజు వారికీ రూ.15 వేలు సాయం అందించామని అన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న మాట్లాడగా పలువురు కూటమి నేతలు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రైవర్‌కు నెలకు రూ.30 వేలు ఇవ్వాలి

ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు)

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్‌కు నెలకు రూ.30 వేలు ఇవ్వాలని ఏలూరు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చక్రాల అమర్ కుమార్, జె.గోపి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లు, ఇతర రవాణా రంగ కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించేలా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అధిక పెనాల్టీలను విధించేందుకు తీసుకొచ్చిన జిఒ నెం.21ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఆటో, క్యాబ్ డ్రైవర్లు దాదాపుగా 25 వేల మంది ఉన్నారని, ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా 10,655 మంది వాహన యజమానులకు మాత్రమే లబ్ధి చేకూర్చారని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, ఆ పథకం వల్ల నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. బ్యాటరీ చార్జింగ్ ఆటోలకు తమ ఇంటి వద్ద డ్రైవర్లు చార్జింగ్ పెట్టుకుంటారని, వారికి కరెంట్ బిల్లు 300 యూనిట్లు దాటి వస్తుందని, అటువంటి వాహనాలను వినియోగించే డ్రైవర్లకు 300 యూనిట్ల కరెంటు బిల్లు పరిమితి వలన నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పెనాల్టీలను విధించే జిఒ నెం.21 రద్దు చేయకుండా మాది మంచి ప్రభుత్వం అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు రవాణా రంగంపై ఆదాయాన్ని పొందుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ అధికారుల ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన డ్రైవర్లందరికీ లబ్ధి చేకూరేలా సాయం అందించాలని కోరారు.

ఐటిఐ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని స్పామ్ ఐటిఐ కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు శనివారం పంపిణీ చేశారు. భారత ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ వారి ఆదేశాల ప్రకారం స్పామ్ ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కూనపరెడ్డి హరిత, టిఒ ఓలేటి మణి భీమరాజు, ఎం.ఉమామహేశ్వరరావు, డిటిఒ కృష్ణమోహన్, శివ, వి.విజయ దుర్గ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్

ప్రయివేటు ఎలక్ట్రీషియన్‌కు విద్యుదాఘాతం

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమో.. రైతు తొందరపాటో ప్రయివేటు ఎలక్ట్రీషియన్ ప్రాణం మీదకు తెచ్చింది. కామవరపుకోట మండలం ఆడమిల్లిలో విద్యుత్ స్తంభం ఎక్కిన ప్రయివేటు ఎలక్ట్రీషియన్ బోనాల వంశీ (30) విద్యుదాఘాతానికి గురై సగం శరీరం కాలిపోయింది. విగ్నేష్ అనే అనే రైతు తన పొలంలో పని ఉందని తీసుకువెళ్లేడని, లైన్‌మెన్‌తో చెప్పి ఎల్‌సి తీసుకున్నాడని స్థానికులు చెబుతున్నారు. వంశీ స్తంభం ఎక్కిన ఐదు నిమిషాలకే విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై కేకలు వేశాడు. స్థానికులు అప్రమత్తమై స్తంభంపై నుంచి దించేలోపు సగం శరీరం కాలిపోయింది. అతడిని హుటాహుటీన ఏలూరులోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. దీనిపై కామవరపుకోట విద్యుత్ విద్యుత్ శాఖ ఎడి కాసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ లైన్‌మెన్‌తో చెప్పి ఎల్‌సి తీసుకోలేదన్నారు.

గొల్లపల్లిలో పాల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

గొల్లపల్లి గ్రామంలో హెరిటేజ్ సంస్థ పాల సేకరణ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెరిటేజ్ సంస్థ మార్కెటింగ్ రీజినల్ అధికారి పి.నాగ అప్పారావు మాట్లాడుతూ హెరిటేజ్ సంస్థ రైతులకు పాల సేకరణలో పూర్తిస్థాయి సహకారం అందిస్తుందన్నారు. మాజీ సర్పంచి గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు మాట్లాడుతూ గోగినేని నరసింహారావు కాలంలో పాలసేకరణ కేంద్రం ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో హెరిటేజ్ పశు వైద్యులు డాక్టర్ రాకేష్, వీరవల్లి యూనిట్ మేనేజర్ జి.గణేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరించిన ప్రముఖులు

7న చలో విజయవాడను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీన తలపెట్టిన చలో విజయవాడ పోరుబాట కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ జి.మోహన్ పిలుపునిచ్చారు. శనివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్‌లోని కెపిడిటి హైస్కూల్ నుండి ఫైర్‌స్టేషన్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి కమిషన్ వేయాలని, ఈలోపు మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎం.ఆదినారాయణ, కోఛైర్మన్లు జి.వెంకటేశ్వరరావు, గారపాటి ప్రకాష్, జిల్లా కార్యదర్శి ఐ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ మండలంలోని చాటపర్రు, మాదేపల్లి, జాలిపూడి హైస్కూళ్లలో ఉపాధ్యాయులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షులు వి.మురళీకృష్ణ, ఫ్యాప్టో నాయకులు వి.జేసుదాసు, ఓవి.ధనుంజయరావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఫ్యాప్టో నేతలు

నిరసనల హోరు.. ప్రచారం జోరు

ప్రజల ఆకాంక్షలు తీర్చడమే లక్ష్యంగా పని చేస్తాం.. ఇదీ నేతలు ఎన్నికల ముందు, ఆపై పదవులు చేపట్టే ముందు ఊదరగొట్టే మాటలు. అయితే రెండు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. వివిధ తరగతుల ప్రజలు తమ సమస్యలపై గళమెత్తి నిరసనలతో హోరెత్తిస్తుంటే పాలకులు మాత్రం తమ గొప్పలు చెప్పుకుంటూ ప్రతి అంశాన్నీ ఈ వెంట్‌గా మార్చేసి ప్రచారం జోరుగా చేసుకుంటున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

నేవీ ఆయుధ డిపోకు వ్యతిరేకంగా ఆ ప్రాంత గిరిజనులు, తమ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ పిహెచ్‌సి వైద్యులు, తమకు కొత్త ఫోన్లు ఇవ్వాలని ఆన్‌లైన్ వర్క్ ఆపేసి విఎఎలు, మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆపాలని ప్రజాసంఘాలు, ఇలా వివిధ తరగతుల ప్రజలు ఆయా అంశాలపై నిరసనలు తెలుపుతూ ఆందోళనలు పెద్దఎత్తున సాగిస్తున్నాయి. వారి ఇబ్బందులు, సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన పాలకులు మాత్రం పట్టిందానికి మూడే కాళ్లు అనే చందంగా వ్యవహరిస్తున్నారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. నేవీ ఆయుధ డిపోకు వ్యతిరేకంగా జీలుగుమిల్లి మండలంలోని వంకావారిగూడెం పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నారు. వారు వినతులివ్వడానికి ర్యాలీగా వస్తుంటే అడ్డుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం వారి దగ్గరకెళ్లి వారి గోడు వినే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో మాత్రం పర్యటిస్తూ.. ఏజెన్సీ అభివృద్ధి, గిరిజనుల జీవితాలు ఉద్ధరిస్తామని ప్రకటిస్తుండటం హాస్యాస్పదమవుతోంది. పోలవరం నిర్వాసితుల గోడుగాని, ఏజెన్సీలో ముఖ్యమైన కొన్ని వంతెనల నిర్మాణంగాని, ఐటిడిఎ ద్వారా ఎక్కువ నిధులు వచ్చేటట్లు చూడటంలోగాని చేయలేని ప్రజాప్రతినిధులు ఒక డిపో ఏర్పాటుతో ఏజెన్సీ అభివృద్ధి, గిరిజనుల జీవితాలను ఎలా ఉద్ధరిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోనీ వంకావారిగూడెం పంచాయతీ ప్రజలు గుడ్డిగా ఆయుధ డిపోను వ్యతిరేకిస్తున్నారంటే కానే కాదు. వారు స్పష్టంగా తమకున్న హక్కులకు లోబడి పీసా చట్టప్రకారం గ్రామసభలోనే డిపోకు వ్యతిరేకంగా మూడుసార్లు తీర్మానం చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అక్కడి గిరిజనులు, ఆదివాసీ గిరిజన సంఘాల నేతలు సైతం తాజాగా పంటలు పండే భూములు కాకుండా బర్రింకలపాడు వద్ద ఉన్న భూముల్లోగాని, అటవీ భూముల్లోగాని నేవీ ఆయుధ డిపో పెట్టుకోవడానికి తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రత్యామ్నాయాలు పట్టించుకోకుండా ప్రజాప్రతినిధులు ముందుకెళ్లడమంటే ప్రజల ఆకాంక్షలకన్నా.. వారికి వేరే అవసరాలు ఉన్నాయనే విమర్శలు విన్పిస్తున్నాయి.

గోదావరి వరదల కారణంగా విలీన మండలమైన వేలేరుపాడులోని తిర్లాపురం వాసి మృతి చెందడం నిర్వాసితుల కష్టాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. వరద రీత్యా రవాణా సౌకర్యం లేక గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని తెప్పపై తీసుకొచ్చి ఆస్పత్రికి తరలించేసరికి ప్రాణం పోయింది. ఇక్కడ నిర్వాసితుల కష్టాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంతోపాటు అధికారుల ఉదాశీనత కూడా తెలుస్తోంది. వరదల సమయంలో అత్యవసర సమయాల్లో తరలించేందుకు అవసరమైన బోట్లను ఏర్పాటు చేయకపోవడంతో ఒక నిండు ప్రాణం బలై ఆ కుటుంబం రోడ్డున పడింది. గిరిజనుల ఉద్ధరణ, ఏజెన్సీ అభివృద్ధి అని ఉపన్యాసాలిస్తున్న ప్రజాప్రతినిధులు దీనిపై ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

ఇక పిహెచ్‌సి వైద్యులు తమ పాత డిమాండ్లు, ఎన్నికల హామీలు అమలు చేయాలని ఆందోళన బాట పట్టారు. ఓపీ సేవలను బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. వారు కోరుతున్నవేమీ గొంతెమ్మ కోర్కెలు కాదు. ఇన్‌సర్వీస్ పీజీ కోటా పెంచాలనేది. ఇది గతంలో అమలు చేసి తాజాగా తగ్గించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో పని చేసినందుకు అలవెన్స్, చంద్రన్న సంచార చికిత్సలో పని చేసినందుకు అలవెన్స్ వంటి డిమాండ్లే ప్రధానమైనవి. ఇవన్నీ ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు ఆయా సందర్భాల్లో హామీలిచ్చినవే. కనీసం వారి ఆందోళనపై ప్రజాప్రతినిధులు, అధికారులు నోరు మెదపకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

ఇక మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలు, సిపిఎం, వామపక్షాలు, వైసిపి వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నాయి. దీనిలో వామపక్షాలు, ప్రజాసంఘాలు నిరంతరం ఏదోక రూపంలో ముందుకెళ్తున్నాయి. ఇది కేవలం సీట్లు, డబ్బు సమస్య మాత్రమే కాదని, రానున్న రోజుల్లో ప్రజారోగ్యమే ప్రమాదంలో పడుతుందనే చర్చకు మేధావులు, ప్రజలు సైతం సంఘీభావం తెలుపుతూ పిపిపి పద్ధతిని వ్యతిరేకిస్తుండటం విశేషం.

ఇన్ని ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం ఆయా అంశాలపై నోరెత్తకుండా సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్ అంటూ ప్రచార ఆర్భాటంలో మునిగి తేలుతున్నారు. ప్రజాప్రతినిధులైతే రాజకీయ అంశంగా వాడుకుంటున్నారని భావించొచ్చుగాని, కొందరు అధికారులైతే అదే పనిలో ఉండటం చర్చనీయాంశమవుతోంది. ఎందుకంటే జిఎస్‌టి తగ్గింపు వల్ల నిత్యావసరాల ధరలు తగ్గితే అందరికీ ఆమోదయోగ్యమే. అలాగని జిఎస్‌టి తగ్గింపు, శ్లాబ్‌ల కుదింపును అంతా ఆహ్వానిస్తున్నారు. అయితే కంటితుడుపు చర్యలు మాని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ధరాభారం నుంచి ఉపశమనం, ఊరట దక్కేలా జిఎస్‌టి తగ్గింపు చేపడితే అందరూ స్వాగతించేవారు.. సంబరాల్లో పాలుపంచుకునేవారు. అయితే మెజార్టీ ప్రజలకు ఉపయోగం లేకుండా తూతూమంత్రపు చర్యలు చేపట్టి, దానిపై ఈ ఊకదంపుడు ప్రచారం ఏమిటని అంతా పెదవి విరుస్తున్నారు.

- వివిఎస్‌ఎస్‌వి.ప్రసాద్

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ సరికాదు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంటే దళిత, గిరిజన, మైనార్టీ, పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమేనని ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం స్పష్టం చేసింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిర్వహించిన ఈ సమావేశానికి డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జనవిజ్ఞాన వేదిక, లాయర్స్ యూనియన్ (ఐలు) తదితర సంఘాలు పాల్గొన్నాయి. సమావేశంలో జి.సూర్యకిరణ్‌తోపాటు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధం కావడం దారుణమన్నారు. కొంత పెట్టుబడితోనే ఆయా కళాశాలల నిర్మాణాన్ని రెండు, మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేయగలిగే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గర సొమ్ము లేదనే సాకుతో ప్రయివేటీకరణ విధానం అవలంబించడం దుర్మార్గమన్నారు. తక్షణమే పిపిపి విధానాన్ని ఉపసంహరించి వంద శాతం ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నేతలు పివి.నారాయణ, సుధాకర్, విజయభాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నేతలు

రికార్డులు పరిశీలిస్తున్న ఉప విద్యాశాఖాధికారి సుధాకర్

పాఠశాలలో ఉప విద్యాశాఖాధికారి తనిఖీ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని అన్నవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నూజివీడు ఉప విద్యాశాఖ అధికారి పివిఎస్.సుధాకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా స్కూల్ రికార్డులు, టీచర్ అటెండెన్స్ పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని కోరారు. గత సంవత్సరం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పొందిన ఇద్దరు విద్యార్థులను అభినందించారు. ఈ సంవత్సరం కూడా సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పెరికె రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్

కష్టపడిన వారికి టిడిపిలో గుర్తింపు

ఎంఎల్‌ఎ సొంగా రోషన్ కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

కష్టపడిన ప్రతి కార్యకర్తనూ పార్టీ అధిష్టానం గుర్తించి పదవి ఇస్తోందని ఎంఎల్‌ఎ సొంగా రోషన్ కుమార్ అన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ కార్యాలయం వద్ద శ్రీకాళహస్తి ఆలయ బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ప్రగడవరం పంచాయతీలో టిడిపి సీనియర్ కార్యకర్త కొప్పెర్ల నాగరాజు ఎంఎల్‌ఎను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యకర్తల కష్టాన్ని పార్టీ గుర్తిస్తోందన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఇంత మంచి పదవి ఇచ్చినందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు, ఎంఎల్‌ఎకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం ఎంఎల్‌ఎ నాగరాజును సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు యర్రంపల్లి పిఎసిఎస్ ఛైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి, సీతానగరం ఎస్ ఛైర్మన్ ధర్మారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చకుంటే ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి - కుక్కునూరు

ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం మని ఆదవాసీ సంక్షేమ పరిషత్ సమన్వయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడారు. ఐదో షెడ్యూల్ భూభాగంలో భారత రాజ్యాంగం ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలు, హక్కులు కల్పించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రాంతంలోని పాలకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రత్యేక చట్టాలను అమలు చేయకుండా మైదాన ప్రాంతం వలే పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో మైదాన ప్రాంతాల నుండి విచ్చలవిడిగా నాన్ ట్రైబల్స్ వలసలు వచ్చి కుక్కునూరు మండల కేంద్రం, కుక్కునూరు ఏజెన్సీ మొత్తం ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు కట్టి స్థిర నివాసాలు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసి ఉన్నారని, వాటిపై మండల రెవెన్యూ పంచాయతీ అధికారులు గానీ ఆర్అండ్‌బి అధికారులు గానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఏజెన్సీలో ఆదివాసీ రిజర్వేషన్లతో గెలిచిన ఆదివాసీ ఎంఎల్‌ఎలు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు ఉండి కూడా ఆదివాసీ చట్టాలను అమలు చేయించడంలో విఫలమవుతున్నారనితెలిపారు. కుకునూరు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలన్నీ తక్షణం తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూరం సంజీవరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సరియం ప్రసాద్, పోడియం వేణు, పైదా బుర్రయ్య, బిట్ట శివలింగయ్య, జెట్టి రఘుబాబు, పైదా చిన్నబాబు కూరం ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు పక్షపాతి విద్యాసాగర్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రైతు పక్షపాతి అగ్రికల్చరల్ ఎడి విద్యాసాగర్ అని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి అబీబ్ భాషా తెలిపారు. తుక్కులూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చరల్ ఎడి జి.విద్యాసాగర్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో విద్యాసాగర్ అందరి మన్ననలు పొందారని తెలిపారు. రైతు పక్షపాతిగా ఖ్యాతి పొందినట్లు చెప్పారు. వరదలు, అధిక వర్షాల సమయంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులకు విద్యాసాగర్ న్యాయం జరిగేలా చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. మొక్క జొన్న సీడ్స్ నాటిన నాటి నుంచి కోతకొచ్చి నష్టాల పాలైన సమయంలో రైతులకు పరిహారం అందేలా ప్రణాళికతో ముందడుగు వేసి రైతు మిత్రునిగా విద్యాసాగర్ ఎన్నో సేవలు చేశారని అన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నూజివీడు రెవెన్యూ డివిజన్ కార్యదర్శి నీలా వన వెంకటేశ్వర్లు (వెంకట్) మాట్లాడుతూ రైతుల తరపున అనుక్షణం పోరాడిన గొప్ప అధికారిగా విద్యాసాగర్ ఉన్నట్లు చెప్పారు. సాంకేతికంగా, ప్రభుత్వ విధానంగా ఉద్యోగ విరమణ తప్పనిసరి కావడంతో విద్యాసాగర్‌కు ఉద్యోగ విరామం తప్పడం లేదని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన అగ్రికల్చర్ ఎడి విద్యాసాగర్ మాట్లాడుతూ తన పట్ల అభిమానం చూపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యాసాగర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, గ్రామ, పట్టణ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ సిబ్బంది, నేతలు పాల్గొన్నారు.



విద్యాసాగర్ దంపతులకు సత్కారం

పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలు

వన్యప్రాణులను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి - మండవల్లి

వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని డిప్యూటీ రేంజ్ అధికారి రంజిత్ తెలిపారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా జెడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు మానవ మనుగడకు వన్యప్రాణులు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది వెంకన్న కృష్ణంరాజు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు గ్రామ పంచాయతీ పరిధిలో గోకులం షెడ్డు నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి తోట శ్రీను, తెలుగు యువత కార్యదర్శి కొండేటి బాబి, సొసైటీ ఛైర్మన్ దేవినేని శ్రీధర్, పార్టీ గ్రామాధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు, ఎంపిడిఒ పి.ఏసుబాబు, ఉప ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ, గ్రామ నాయకులు, ఎపిఒ టి.రోజ్‌లీలా, టిఎ నర్సయ్య, ఎఫ్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచి కొండేటి విజయలక్ష్మి

రీసర్వేపై అవగాహన

పెనుమంట్ర: ప్రభుత్వం అందించిన సూచనల మేరకు తమ భూములను దగ్గరుండి రీ సర్వే చేయించుకోవాలని తహశీల్దార్ వై.రవికుమార్ అన్నారు. శనివారం పెనుమంట్ర సచివాలయంలో రీసర్వేపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్న రైతులకు, భూ యజమానులకు అవగాహన కలిగించారు. టిడిపి మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, గ్రామ సర్పంచి తాడిపర్తి ప్రియాంక పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం, కొమ్మర గ్రామ కాపురస్తులైన కవల గంగరాజు తండ్రి: వెంకట సత్యనారాయణ అను నేను నా యొక్క పొలం డాక్యుమెంట్స్ నెం: 2048/2016 గల దస్తావేజులు (SRO గణపవరం) కొమ్మర సర్వేనెం: 134-2A(0.54 A/C) కొమ్మర నుండి గణపవరం లో జిరాక్స్ తీయించుకుని మా ఇంటికి వెళ్లే మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు మరియు జిరాక్స్ తో సహా కవర్లో పెట్టుకుని బండికి తగిలించి వెళ్లే మార్గ మధ్యలో ఎక్కడ పడిపోయిందో తెలియదు. దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము

కవల గంగరాజు
తండ్రి: వెంకట సత్యనారాయణ
కొమ్మర గ్రామం, గణపవరం, ప॥గో॥జిల్లా
సెల్ నెం: 96424 66274

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా ఏలూరు నగరం లోని గాంధీ నగర్, నార్ని వీరేశలింగం వేదిక చెందిన కాయల మాధవి భర్త: కాయల శంకర్రావు అను నేను 15 రోజుల క్రితం మా ఇంటి వద్ద నుండి ఆర్ ఆర్ పేట లోని జిరాక్స్ షాపు వద్ద జిరాక్స్ తీసేందుకు నా దస్తావేజు పత్రాలు తీసుకెళ్తున్నాను. మార్గమధ్యంలో దస్తావేజు పత్రాలు పోయినవి. వాటి నెంబర్లు 1)7876/2011 2) 7880/2011, 3) 2392/2011, 4) 4569/1997, 5) 800/1981, 6)1273/1971, 7)230/1966 ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు మా లాయర్ గారికి సమాచారం ఇవ్వాలని, తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వగలమని ఇందుమూలంగా తెలియజేస్తున్నాం.

కాయల మాధవి
C/o. కెవిపి. మాధవరావు
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్
సెల్ నెం: 94401 11033

డాక్యుమెంట్స్ పోయినవి

రేశ్వంత్ రెడ్డి ద్వారంపూడి, తండ్రి: (లేట్) డి.ఎం.కె. రంగారెడ్డి, డోర్ నెం: 8-2-547/1/2/B/401, plot no 401, idea heavens, road no 7, Banjara hills, Hyderabad, Telangana. ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా తండ్రి గారు గతంలో పాలకొల్లు లోని బోళ్ళవారి తోటలో ఉండేవారు. నా తండ్రి (లేట్) డి.ఎం.కె రంగారెడ్డి తండ్రి సుబ్బిరెడ్డి కి నెం.214, సెకండ్ ఫ్లోర్, (Chenoy trade centre, new MCH) కి చెందిన ఆస్తి డాక్యుమెంటు నెంబరు: 505/2010, తేది 26-03-2010, సికింద్రాబాద్ SRO లో నా తండ్రి (లేటు) డి.ఎం.కె. రంగారెడ్డి పేరున రిజిస్ట్రేషన్ అయి ఉన్నవి. ఈ ఆస్తి ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 505/2010 గల ఆస్తి దస్తావేజును జిరాక్స్ తీయడానికి ది: 27-09-2025 న పాలకొల్లు సెంటర్ లోని సత్యవాణి జిరాక్స్ సెంటరుకు వెళ్లగా దారిలో పడిపోయింది. ఎంత వెతికినా ఎక్కడ నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ దొరకలేదు. ఎవరికైనా దొరికినా దయచేసి అందజేయగలరు.

సెల్ నెం: 99499 42626

ప్రజలకు విద్య, వైద్యం బాధ్యత ప్రభుత్వానిదే

సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

- ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు
- మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆపాల్సిందే
- ఉద్యమం పాలకొల్లు నుంచి ప్రారంభించాలని పిలుపు

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రజలకు కనీస విద్య, వైద్యం సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం స్పష్టం చేసింది. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యాన స్థానిక అంబేద్కర్ భవనంలో శనివారం వై.అజయకుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువులు వక్తలు మాట్లాడారు. పాలకొల్లు మండలంలో దగ్గులూరులో పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకుని, ప్రభుత్వమే కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా పాలకొల్లు సమీపంలోని దగ్గులూరులో 60 ఎకరాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం పనులు ప్రారంభించిందన్నారు. కూటమి అధికారంలోకొచ్చాక పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని, దానిలో దగ్గులూరులో కళాశాలను చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెఫ్, దళిత నాయకులు కారం ముసలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, మంచెం వెంకటేశ్వరరావు, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, ఎంకెఎంసిఎస్ జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్, ఎపిటిఎస్ తరపున నేలపూడి శ్యాంబాబు, సిఐటియు నేతలు జవ్వాది శ్రీనివాస్, దేవా సుధాకర్, బాతిరెడ్డి జార్జి మాట్లాడారు.

మరో రూ.5 వేల కోట్లు ఖర్చు పెట్టలేరా.. ★★★

కెఎస్.లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

రాష్ట్రంలోని 10 మెడికల్ కాలేజీలకు సుమారు రూ.8500 కోట్లు ఖర్చవుతుంది. ఇప్పటికే సుమారు రూ.3500 కోట్లు వరకూ ఖర్చు పెట్టారు. మరో రూ.5 వేల కోట్లు వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా. బడా కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలిచ్చే ప్రభుత్వాలు వైద్యానికి ఖర్చు పెట్టలేరా. మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరిస్తూ పిపిపి అంటే ప్రయివేటీకరణ కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనడాన్ని సవాల్ చేస్తున్నాను. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెం.590 ఒకసారి చదువుకోవాలి. ప్రభుత్వ రంగంలోనే వైద్యం, విద్య కొనసాగిస్తేనే ప్రజలకు రక్షణ. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా, నిరంకుశంగా ఉన్న ప్రభుత్వాలు కూలిన చరిత్ర దేశంలో, రాష్ట్రంలో ఉంది. ఇప్పటికైనా మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపాలి. మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలి. ప్రజలందరూ ఐక్యమవ్వాలి.

పిపిపి పద్ధతిని విరమించుకోవాలి.. ★★★

బొర్రా గోపీమూర్తి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి

పిపిపి అంటే ప్రయివేటైజేషన్ ఆఫ్ పబ్లిక్ ప్రాపర్టీగా భావిస్తున్నాను. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు సంపన్నులకు, కార్పొరేట్లకు ప్రజల సంపద దోచి పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లులు తెస్తుంటే శాసనమండలిలో మెజార్టీగా వైసిపి ఉన్నా సరే ఆమోదం పొందుతున్నాయంటే ఈ రెండు పార్టీలు ఎవరివైపు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. యువగళం పాదయాత్రలో లోకేష్ 107, 108 జిఒలను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మొత్తం కాలేజీలను అమ్మేస్తున్నారు. వైద్యం పేరుతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలంటే వైద్య రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి.

పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదు.. ★★★

చలసాని శ్రీనివాస్, ప్రత్యేకహోదా సాధన సమితి కన్వీనర్

రాష్ట్రంలో 94 శాతం ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రులు దోపిడీ చేస్తున్నాయి. మన రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన నేతలు గుజరాత్‌కు చెందిన మోడీ కాళ్లకు మొక్కుతున్నారు. సినీ నిర్మాతల ఆకలి బాధలపై మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్టీల్‌ప్లాంట్‌లో 5 వేల మంది లేబర్‌ను తొలగించినా, ఇప్పుడు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నా నోరుమెదపడం లేదు. కూటమి నేతలు రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారు.

ప్రజల చేతిలో చిప్ప పెడతారా.. ★★★

దిగుపాటి రాజగోపాల్, మాజీ ఎంఎల్‌ఎ

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగంలో విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని స్పష్టంగా ఉంది. ఇవి ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. పిపిపిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపన్యాసం మోసపూరితం. కాలేజీల నిర్మాణం జరిగాక 33 సంవత్సరాలు తర్వాత ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయంటే సంపద అంతా దోచి చిప్ప మాత్రం ప్రజల చేతిలో పెడతారా.

మంత్రి స్పందించాలి.. ★★★

జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి

సొంత నియోజకవర్గంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని అమ్మేస్తున్నా మంత్రి నిమ్మల రామానాయుడు నోరు మెదపకపోవడం బాధాకరం. ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, సామాజిక సంఘాలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. ఎన్‌టిఆర్ ప్రయివేట్ రంగాన్ని ప్రభుత్వంలో కలిపితే, చంద్రబాబు మాత్రం ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడేలా మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే ఉంచుతారో లేదో మంత్రి తేల్చుకోవాలి.

భూములిచ్చిన రైతులు బాధపడుతున్నారు.. ★★★

విశ్వనాథం పేరయ్య, సర్పంచి, దగ్గులూరు (మెడికల్ కాలేజీ గ్రామం)

60 ఎకరాల భూమిని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశాం. మెడికల్ కాలేజీ వస్తే ప్రజలందరికీ ఉపయోగమని, జిల్లా ప్రజలకు పూర్తి వైద్య సదుపాయం కలుగుతుందని భావించాం. ఇప్పుడు పిపిపి పద్ధతిలో ప్రయివేటీకరణ అంటే భూములిచ్చిన రైతులు, ప్రజలందరూ ఆవేదన చెందుతున్నారు. పిపిపి విధానం మా గ్రామానికి శాపంగా మారుతుంది. తక్షణం విరమించుకోవాలి.

పేదలకు ఉచిత వైద్యం లభిస్తుంది.. ★★★

గుడాల హరిబాబు, ప్రభుత్వ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్

ప్రజలకు పూర్తిస్థాయి వైద్యం అందాలంటే అన్ని సౌకర్యాలూ ప్రభుత్వం అందించాలి. జిల్లాలో ఏదైనా ఎమర్జెన్సీ వైద్యం అవసరమైతే పక్క జిల్లాలకు సుమారు వంద మైళ్ల దూరం వెళ్లాల్సి వస్తుంది. మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నడిపితే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరికీ ఉచిత వైద్య సదుపాయాలు లభిస్తాయి.

మెడికల్ కాలేజీ పరిరక్షణకు ఉద్యమం.. ★★★

గంటా సుందర్‌కుమార్, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించడం అంటే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చెయ్యడమే. రాష్ట్రంలోని దళిత ప్రజా ప్రతినిధులు దీనిపై ఎందుకు మౌనంగా ఉన్నారు. మెడికల్ కాలేజీ పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమించి కాపాడుకుందాం. ఈ ఉద్యమానికి పూర్తి సహకారం అందిస్తాం.

రూ.5 వేల కోట్లు వెచ్చించలేరా.. ★★★

పెంద్ర వీరన్న, సంచార జాతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

పేదవాడికి ఉచిత వైద్యం, విద్యను అభ్యసించడం చూడలేని ఈ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రయివేటీకరిస్తుంది. లక్షల కోట్లు పెట్టి సభలు, మీటింగులు, అనేక కార్యక్రమాలు చేసే రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్లు పెట్టి మెడికల్ కాలేజీల మిగిలిన నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదు.

ప్రయివేటు పరం అంటే వ్యాపారమే.. ★★★

పూరిళ్ల శ్రీనివాస్, ఐలు జిల్లా నాయకులు

వైద్య విద్య ప్రభుత్వ రంగంలో ఉంటేనే ప్రజలకు ఉచిత సేవ చేసే గుణం డాక్టర్లకు ఉంటుంది. ప్రయివేట్ పరం అంటే వ్యాపారమే.

రాష్ట్రవ్యాప్త ఉద్యమం.. ★★★

నన్నేటి పుష్పరాజ్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు

పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే కృషికి మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తాం. మెడికల్ కాలేజీ పరిరక్షణకు అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం.

ఉద్దేశపూర్వకంగానే ప్రయివేటీకరణ.. ★★★

కౌరు పెద్దిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

ఐదేళ్ల పదవిలో ఉండే కూటమి ప్రభుత్వం లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెడుతుంది. ఐదేళ్లలో మిగిలిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఖర్చు పెట్టాల్సింది కేవలం 0.4 శాతం నిధులే. అయితే చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా ఉద్దేశపూర్వకంగా మెడికల్ కాలేజీలను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారు.

నాడు సీట్లు, నేడు కాలేజీలు అమ్మేస్తున్నారు.. ★★★

కె.క్రాంతిబాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

గత వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు కట్టి మెడికల్ సీట్లను అమ్ముకుంటే, ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కాలేజీలనే అమ్మేస్తుంది. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరమైతే పూర్తి నష్టం జరిగేది దళితులకే. డాక్టర్ చదువుకునే అవకాశం లేక కేవలం నర్సులుగాను, ల్యాబ్ టెక్నీషియన్లుగాను మిగిలిపోతున్నారు. మెడికల్ కాలేజీ వస్తే దళితులు కూడా ఉచితంగా డాక్టర్ చదివే అవకాశం ఉంటుంది.

వైద్య ప్రభుత్వ అధీనంలోనే ఉండాలి.. ★★★

పొగాకు పూర్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి

మహిళల విద్యకు దోహదపడేలా వైద్యం పూర్తిస్థాయిలో ప్రభుత్వ రంగంలోనే ఉండాలి. కరోనా సమయంలో ప్రభుత్వ వైద్యం విశిష్టత తెలిసింది. క్యూబా దేశంలో వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది కాబట్టి కరోనా సమయంలో ఇతర దేశాల్లో వైద్యం అందించింది.

ఇదో పెద్ద మెడికల్ స్కామ్.. ★★★

టి.ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

వైద్య రంగాన్ని వ్యాపారంగా చూసే కార్పొరేట్లు ప్రజలకు ఉచిత వైద్యాన్ని ఎలా అందిస్తారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యా వ్యాపారం పెరిగిపోయింది. ఇప్పుడు వైద్య విద్యను కూడా వ్యాపారమయం చేయాలని చూస్తున్నారు. ఇదో పెద్ద మెడికల్ స్కామ్. మెడికల్ కాలేజీల పరిరక్షణకు రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఎస్ఎఫ్ఐ సిద్ధమవుతోంది. భవిష్యత్‌లో పరిరక్షణ కమిటీ చేసే అన్ని ఉద్యమ పోరాటాల్లో విద్యార్థుల పక్షాన ముందుండి పోరాడతాం.

'మంత్రి దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం'

ప్రజాశక్తి - ముసునూరు

తన దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి మంత్రి పార్థసారథి సిద్ధంగా ఉన్నారని టిడిపి మండల అధ్యక్షులు గద్దె రఘుబాబు అన్నారు. శనివారం గుళ్లపూడి పంచాయతీ పరిధి హరిజనవాడలో సింగల్ ఫేస్ కరెంటు రెండు, మూడు చోట్ల ఇబ్బందులు ఉన్నాయని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారని తెలిపారు. ఎంత ఖర్చయినా తానే భరిస్తానని, పనులు ప్రారంభించాలని మండల అధ్యక్షుడు గద్దె రఘుబాబుకు, గ్రామ అధ్యక్షుడు మందలపు ధర్మరాజును ఆదేశించారని తెలిపారు. దీనిలో భాగంగా పని ప్రారంభించి లైన్లు బాగు చేయించారు. ఈ మేరకు గుళ్ళపూడి హరిజనవాడ వాసులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓట్ల అవకతవకలపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఓట్ల అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన మూడో విడత సంతకాల సేకరణ కార్యక్రమం మెయిన్ బజార్ పరిసర ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ మాట్లాడగా, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మన సాంబశివరావు, దండుబోయిన చంద్రశేఖర్, రంబ కిషోర్, యువన నాగేంద్ర, సేవాదళ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి శాప్ డైరెక్టర్ విరాళం

ప్రజాశక్తి - పోలవరం

చేగొండపల్లి గ్రామంలో దేవి నవరాత్రుల ముగింపు సందర్భంగా గ్రామంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. కమిటీ సభ్యులకు తనవంతుగా రూ.10 వేలు విరాళం అందజేశారు. అనంతరం చేగొండపల్లి గ్రామంలోని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో ఆమెను నెల్లూరు జిల్లా విద్యార్థి స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. విద్య, క్రీడారంగాల అభివృద్ధికి జగదీశ్వరి చేస్తున్న సేవలను సంధ్య ప్రశంసించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో,

E.P.No.23/2024 in
O.S.No. 155/2016

Between:

DHR... Rudra Raju Vijaya Lakshmi
Vs
JDR... Mylabattula Jonu Subhakar

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని DHR బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు ద్వారా ది. 30-10-2025 వ తేది ఉదయం గం. 10-30 ని॥లకు లాగాయత్తు వేలములో విక్రయించుదురు. కాబట్టి యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది. కాబట్టి సదరు వేలంలో మీరు పాల్గొని వేలం పాట కోర్టు వారి షరతులకు లోబడి పాట జరుగును.

షెడ్యూలు

West Godavari Distict Narasapuram Sub Registry. Narasapuram Mandal, Narasapuram Municipal area Mission High School Road, an Extant of 225 Sq. Yends of site along with Building bearing Do. No. 9-11-43/3 in R.S.No. 53/1A with in the Following boundaries.
East: Compoland wall of John Subhakar
South: Proparty of Mylabattula Prabakar
West: House wall of nalli Venkata Ratnam
Narth: Compound wall of John Subhakar
Note : With all asmentary Rights
సదరు ఆస్తి SBI రాయపేట బ్యాంక్ వారికి ఉన్న తనకాకి లోబడి వేలం కాబడును.

DHR వేల్యు : Rs. 10,00,000/-
అమీనా వేల్యు : Rs. 70,00,000/-
JDR వేల్యు : Nill

గునిశెట్టి శ్రీనివాసరావు
DHR తరపు అడ్వకేట్
నర్సాపురం
సెల్: 95531 26234

నర్సాపురం
ది.04-10-2025

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC-CS/006/2015

H.O. : ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521 225. Phone: 0866-6650300
B.O. : ABCCS , D.No.23B-5-96/1, R.R.Peta, ELURU-534 002, Ph: 08812-249787

ఈ ప్రకటనలోని వారి తాలూకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖితపూర్వకముగా అభ్యంతరములను రిజిస్టరు పోస్టు విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంటు ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1 2	Sri. TIPPABHATLA NAGENDRA S/o TIPPABHATLA VENKATA NARASAYYA (Late), App No.94647 # 3-141, BRAHMANA STREET, MUNDURU (V&P), PEDAVEGI(M), ELURU DIST, AP – 534452 Cell. 9989387360 / 9553281959	The property which is an extent of 1688 sq. Yards of site in 'B' schedule property as per partition deed in two items (i.e 415 sq. Yards of house site along with RCC roofed joint slab residential building as item no.1 & 1273 sq. Yards along with mangalore tile roofed cattle shed as item no.2) in R.S.No.187/1, 5TH ward, old door no. 5-21, new door no.3-141, asst. no.440, situated at munduru (V&P), Pedavegi (m), Erstwhile West Godavari Dist., present Eluru Dist., A.P.534452, **Value Rs. 54,20,000/-**

Eluru
Dt. 05-10-2025

NORI LAKSHMI NARASIMHAM
Branch Manager
Cell: 9281029465, 6300634609